COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 26 జూన్, 2023.

## నిర్వాసితుల పక్షమా?.. కాంట్రాక్టర్ల పక్షమా..?
## రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి.
## కూనవరం బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

నిర్వాసితుల పక్షమా,? కాంట్రాక్టర్ల పక్షమా? ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల హక్కుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరు కేక మహాపాదయాత్ర ఏడో రోజైనా సోమవారం వి ఆర్ పురం, కూనవరం మండలాల్లో కొనసాగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో యాత్రను పూర్తి చేసుకుని ఏలూరు జిల్లాలోనికి కార్యక్రమంలో భాగంగా విఆర్ పురం రేకపల్లి సెంటర్లోనూ, రాజీవ్ గాంధీ సెంటర్ లోను, ధర్మ తాళ్ల గూడెంలోనూ మాట్లాడుతూ బహిరంగ సభలు కూనవరం బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభకు మండల కార్యదర్శి పాయం సీతారామయ్య. అధ్యక్షత వహించారు. వి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా,పరిహారం చెల్లించకుండా ప్రాజెక్టు నిర్మించడంతో నాలుగు మండలాలు సుమారు 193 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని అన్నారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే నాలుగు మండలాలు పూర్తిగా జల సమాధి కానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వ నాటకాలు ఆడటం సరైంది కాదని అన్నారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని వివరించారు. పునరావసం తన బాధ్యత లేదని అంటున్న ఢిల్లీ వెళ్లి మోడీ కాళ్లు గడ్డాలు పట్టుకుంటే ప్రయోజనం వెంటనే ప్రశ్నించారు. ఢిల్లీ,కేరళ, తమిళనాడు, ముఖ్యమంత్రులను ఆదర్శంగాతీసుకోవాలని అన్నారు. తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్, సిపిఐ గిరిజన సంఘాలతో, పాటు వైసిపి నాయకుల సైతం వ్యక్తిగతంగా వచ్చి పాదయాత్రలో భాగస్వాములు అవుతున్నారని వివరించారు.

తాజాగా వరద ముంపు పొంచి ఉందని ప్రతి ఒక్కరిలో ఆందోళన నెలకొందని అన్నారు. ఈ నేపథ్యంలోనే పోలవరం పోరు కేక మహా పాదయాత్ర లో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. 14 రోజులు యాత్ర అనంతరం జూలై 4వ తేదీన విజయవాడలో మహాధర్న జరుగుతుందని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే. ప్రతి ఊరు ఒక సమరక్షేత్రం కాబోతుందని అన్నారు.

సిపిఐ మండల కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. కేంద్రం ప్రభుత్వం 13 వేలకోట్లు ఇచ్చానని చెబుతుందని 45 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీమంతుల వెంకటరమణ మాట్లాడుతూ ఈ ఉద్యమంలో పార్టీలు అతీతంగా కలిసి రావాలని విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి, ఎ.రవి పాదయాత్రలో పాల్గొన్నారు. వి ఆర్ పురం సిపిఎం నాయకులు జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

J. Jayaram

(జె.జయరాం)
ఆఫీసు కార్యదర్శి